## కాంగ్రెస్ వస్తే దళారులదే రాజ్యం..



ఖానాపురం, నవంబర్ 27: వ్యవసాయ భూములకు భద్రత కల్పించేందుకు సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌ను రద్దు చేసి భూమాత పోర్టల్‌ను తీసుకొస్తామని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే దళారులదే రాజ్యం నడుస్తది. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పటేల్, పట్వారీ వ్యవస్థ ఉండేది. అప్పుడు భూములను పట్టా చేయించుకోవాలంటే ఊరూరా పైరవీకారులు ఉండేవారు. వాళ్లకు లంచం, అధికారులకు లంచం ఇచ్చి నెలల తరబడి తిరిగితే భూములు పట్టా అయ్యే అవకాశం ఉండేది. కొందరి భూములు రికార్డుల్లోనే ఉండేవికావు. ఒకరి భూములు మరొకరి పట్టాలు అయ్యేవి. అప్పటి కష్టాలు చెప్పతరం కాదు. ధరణి పోర్టల్ వచ్చాక సులభంగా భూములు పట్టా అవుతున్నాయి. ఇటువంటి ప్రభుత్వాన్ని రైతులందరం ఆదరిస్తాం. ధరణిని రద్దు చేస్తామంటున్న కాంగ్రెస్‌కు పుట్టగతులుండవ్.

**- భూక్యా దంజ్యా, రైతు, భద్రుతండా**

## 3 గంటల కరెంట్‌తో మూడు గుంటలు తడ్వదు



ఖానాపురం, నవంబర్ 27: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వ్యవసాయానికి మూడు గంటల కరంటు చాలంటున్నారు. మూడు గంటల కరంటుతో మూడు మడులు కూడా తడ్వవు. అసలు రేవంత్‌రెడ్డికి వ్యవసాయం ఎరుకనా.. మెదడు ఉండే మాట్లాడుతున్నాడా..? సీఎం కేసీఆర్ రైతులను బాగు చేయడం కోసం ఎంతో కష్టపడి 24 గంటల కరెంటు ఇస్తుంటే కాంగ్రెసోళ్లు 3 గంటలు చాలంటున్నారు. 3 గంటల కరెంటుతో రైతుల బతుకులు మళ్లీ మొదటికొస్తాయి. 3 గంటల కరెంటు ఇస్తే లోవోల్టేజీ సమస్య ఏర్పడుతుంది. ఓవర్‌లోడ్‌తో ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతాయి. రైతులకు చాలా ఖర్చు పెరుగుతుంది. ఇవన్నీ కాంగ్రెసోళ్లు ఆలోచించడం లేదు. వాళ్లకు రైతులను ఆదుకోవడం తెల్వదు. రైతులందరం ముఖ్యమంత్రి కేసీఆర్‌కే మద్దతు ఇస్తాం.

**- గుగులోత్ అశోక్, రైతు, భద్రుతండా**



# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

- పేదలకు పట్టాలిచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే..
- తూర్పు నియోజకవర్గాన్ని అన్ని విధాలా ప్రగతి పథంలోకి తీసుకొచ్చా..
- ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి
- ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్
- నన్నపునేనికి మంగళ హారతులతో స్వాగతం



ప్రజలకు అభివాదం చేస్తున్న నన్నపునేని

కరీమాబాద్, నవంబర్ 27: ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ సర్కారుతోనే గుడిసెల కాలనీలు అన్ని విధాలా అభివృద్ధి చెందాయని బీఆర్ఎస్ వరంగల్ తూర్పు అభ్యర్థి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. 42వ డివిజన్‌లోని లెనిన్ నగర్‌లో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నన్నపునేని మాట్లాడుతూ గుడిసె వాసులకు పట్టాలు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్‌దేనన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. రాష్ట్రంలో మళ్లీ అభివృద్ధి కొనసాగాలన్నా.. అర్హులకు సంక్షేమ పథకాలు అందాలన్నా మరోమారు కేసీఆర్ సీఎం కావాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో తాను తూర్పును ఎంతో అభివృద్ధి చేసినట్లు చెప్పారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కాలనీల్లో మహిళలు నన్నపునేనికి మంగళహారతులతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గుండు చందన, డివిజన్ అధ్యక్షుడు కర్ర కుమార్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

మరోసారి బీఆర్ఎస్‌దే అధికారమని ఎమ్మెల్యే నరేందర్ అన్నారు. 32వ డివిజన్‌లో కార్పొరేటర్ పల్లం పద్మ-రవి ఆధ్వర్యంలో పలు పార్టీల నుంచి నాయకులు పార్టీలో చేరగా, వారికి నన్నపునేని గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. తెలంగాణలో ఇతర పార్టీలు ప్రజల విశ్వాసం కోల్పోయాయని ఎమ్మెల్యే విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నేతలు టీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు చెప్పారు. అన్ని వర్గాల వారు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్నే కోరుకుంటున్నారన్నారు.

### శివ పరపతి సంఘం సభ్యుల మద్దతు

గిర్మాజీపేట/పోచమ్మమైదాన్: వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ గెలుపులో భాగస్వాములం అవుతామని 26వ డివిజన్ శివ పరపతి సంఘం సభ్యులు అన్నారు. డివిజన్ ఎన్నికల ఇన్‌చార్జి కూచన క్రాంతి ఆధ్వర్యంలో మూకుమ్మడిగా నరేందర్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించి, కారు గుర్తుకు ఓటు వేస్తామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. అలాగే, 50 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరగా, వారందరినీ ఎమ్మెల్యే ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దండు దయాసాగర్, బీఆర్ఎస్ నాయకులు జగన్, కొరివి పరమేశ్, శ్యామల శ్రీనివాస్, బోగం నాగరాజు, పరపతి సంఘం సభ్యులు జక్కోజు మోహన్‌రావు, బలబద్ర అశోక్, డోర్నాల రమేశ్, సుధాకర్, జగన్, గిరిధర్, రాజేశ్, చందు, రాకేశ్, నవీన్, శివ, ప్రసాద్ పాల్గొన్నారు. అలాగే, వరంగల్ దేశాయిపేటరోడ్డులోని కేఆర్ గార్డెన్‌లో గురునానక్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పాల్గొని భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట కార్పొరేటర్లు బస్వరాజు కుమారస్వామి, బాలిన సురేశ్, చింతాకుల సునీల్, నాయకులు, సిక్కు గురువులు పాల్గొన్నారు.



గిర్మాజీపేట: ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌కు మద్దతు తెలుపుతున్న ముదిరాజ్‌లు

### కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రౌడీరాజ్యమే..

వరంగల్‌చౌరస్తా: హెల్త్ హబ్‌గా మారుతున్న వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు ఓటు వేసి రౌడీరాజ్యం తెచ్చుకోవద్దని, గత కాంగ్రెస్ పాలకుల మూలంగానే తూర్పు పూర్తిగా వెనకబడిందని నన్నపునేని అన్నారు. ఆదివారం రాత్రి 36వ డివిజన్ చింతల్, పుప్పాలగుట్ట, శాంతినగర్, చంద్రవదన కాలనీ, జ్యోతిబసు కాలనీలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ ఆధ్వర్యంలో ఎన్నిక ప్రచారం నిర్వహించారు. పుప్పాలగుట్ట మహాత్మాగాంధీ విగ్రహ సెంటర్‌లో ఎమ్మెల్యేను గజమాల, శాలువాలతో సత్కరించారు. సెంటర్ మొత్తం జై తెలంగాణ నినాదాలతో హోరెత్తింది. అక్కడ ప్రారంభమైన ప్రచార యాత్ర ముత్యాలమ్మ గుడి నుంచి సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ మూలంగానే తూర్పు నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండగా, తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత వరంగల్‌ను ఎంతో అభివృద్ధి చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత మసూద్, డివిజన్ అధ్యక్షుడు వేల్పుగొండ యాకయ్య, నాయకులు మర్రి శ్రీనివాస్, గడల రమేశ్, ఎండీ అంకూస్, అబ్బు, రాజ్‌కుమార్, రాజారపు అనిల్, గణేశ్, అనిల్, నరేశ్ పాల్గొన్నారు.

### ముదిరాజ్‌ల సంక్షేమానికి పెద్దపీట

గిర్మాజీపేట: సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ముదిరాజ్‌ల సంక్షేమానికి పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ అన్నారు. రాజశ్రీ గార్డెన్‌లో సోమవారం ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ బయ్యా స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి నరేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ నెల 30న జరుగనున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి నన్నపునేనిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. ముదిరాజ్‌ల సొసైటీ ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, కార్పొరేటర్ చింతాకుల అనిల్, జడ్ ఆర్సీ మెంబర్ చింతాకుల సునీల్, బీఆర్ఎస్ నాయకులు కలకొండ అభిలాష్, భిక్షపతి, ఉమేశ్, వాసు, సాంబయ్య, సదానందం, రాజన్‌బాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### నరేందర్‌కు లారీ ఓనర్ల సంఘాల మద్దతు

ఖిలావరంగల్: బీఆర్ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్‌కు వరంగల్ జిల్లా లారీ ఓనర్స్, ఓరుగల్లు లారీ ఓనర్స్, కాకతీయ ఇసుక లారీ ఓనర్స్ సంఘాలు సంయుక్తంగా మద్దతు ప్రకటించాయి. మూడు సంఘాల ఓనర్లు కారు గుర్తుకు ఓటు వేసి నన్నపునేనిని గెలిపిస్తామని ఎమ్మెల్యే సమక్షంలో ప్రతిజ్ఞ చేశారు. నియోజకవర్గంలో లారీలు నిలుపుకోవడానికి ట్రక్ టర్మినల్ ఏర్పాటు చేస్తామని, అసోసియేషన్ భవనం కోసం దేశాయిపేటలో 300 గజాల స్థలం కేటాయిస్తానన్నారు. కార్యక్రమంలో జిల్లా లారీ అసోసియేషన్ అధ్యక్షుడు వేముల భూపాల్, జాకిద్, శివకుమార్, హుస్సేన్, ఓరుగల్లు లారీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండీ ఫిరోజ్‌అలీ, అజ్మత్, బొౌరిశెట్టి నారాయణ, చుంచు రాజు, బీఆర్ఎస్ నాయకులు ఎస్డీ మసూద్, శిరీష్, రాజనాల శ్రీహరి పాల్గొన్నారు.

# నన్నపునేనిని భారీ మెజార్టీతో గెలిపిద్దాం

- బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటా ప్రచారం
- సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన
- కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి

గిర్మాజీపేట, నవంబర్ 27: పోలింగ్‌కు సమయం దగ్గరపడుతుండడంతో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఇందులో భాగంగా తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దామని బీఆర్ఎస్ శ్రేణులు పిలుపునిచ్చాయి. సోమవారం వారు 25, 26, 28, 33వ డివిజన్లలో డమ్మీ ఈవీఎంతో ఇంటింటికీ వెళ్లి నాలుగో నంబర్‌లో ఉన్న కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్లు బస్వరాజు శిరీష, బాలిన సురేశ్, ముష్కమల్ల అరుణా సుధాకర్, గందె కల్పనా నవీన్, బీఆర్ఎస్ నాయకులు కొలిపాక శ్రీనాథ్, శ్రీపతి శ్రీహరి, జన్ను శ్యామ్, మీరిపెల్లి వినయ్‌కుమార్, 33వ డివిజన్ ఇన్‌చార్జి వడ్డె కోటేశ్వర్, మణెక్క, మంజుల, జెట్టి రాజ్‌కుమార్, బర్మా స్వామి, బాగల్ కల్యాణ్, జన్ను స్కైలాబ్ పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ గెలుపు కోసం పని చేస్తాం..

కరీమాబాద్: బీఆర్ఎస్ గెలుపు కోసం తవక్కల్ వెల్ఫేర్ ట్రస్టు చైర్మన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ప్రచారం చేసి, నన్నపునేని నరేందర్‌ను ఎమ్మెల్యేగా మరోసారి గెలిపిస్తామని తవక్కల్ వెల్ఫేర్ ట్రస్టు చైర్మన్ ఎంఏ జబ్బార్ అన్నారు. ట్రస్టు ఆధ్వర్యంలో ఎస్ఆర్ఆర్‌తోటలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో జబ్బార్ మాట్లాడారు. పేదలకు అండగా నిలుస్తున్న బీఆర్ఎస్‌ను గెలిపిస్తేనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. మూడోసారి కేసీఆర్ సీఎం కావడం ఖాయమన్నారు. నేడు కేఎంసీలో జరిగే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలన్నారు. మౌలానా షఫియొద్దీన్, మగ్దుం, హసన్‌అలీ బేగ్, అనిఫ్‌ఖాన్, మహబూబ్, దస్తగిరి, అక్రమ్ పాల్గొన్నారు.







గిర్మాజీపేట: ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు, గిర్మాజీపేట: డమ్మీ ఈవీఎంతో ప్రచారం చేస్తున్న వినయ్‌కుమార్, కరీమాబాద్: మాట్లాడుతున్న ఎంఏ జబ్బార్



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సీఐ వెంకటేశ్వర్లు

## అంధుల పాఠశాలలో అన్నదానం

పోచమ్మమైదాన్, నవంబర్ 27: వరంగల్ ఆటోనగర్‌లోని లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాలలో సోమవారం అన్నదానం చేశారు. నాగసాయి చంద్ర హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు నూగురి చంద్రమోహన్‌తోపాటు సభ్యుల ఆధ్వర్యంలో విద్యార్థులందరికీ స్నాక్స్ అందజేశారు. మధ్యాహ్నం భోజన సౌకర్యం కల్పించారు. కార్యక్రమంలో మట్టెవాడ సీఐ ఎన్.వెంకటేశ్వర్లు, ప్రెస్‌క్లబ్ సహాయ కార్యదర్శి డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, సభ్యులు రఘు, రమేశ్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.